## శోభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు : మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు నూతన సంవత్సరాది శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా మంత్రి హరీష్‌రావు మంగళవారం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖఃసంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలన్నారు. ఉగాది పచ్చడిలాగే మీ జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరుతూ.. తెలుగు వారి సం ప్రదాయాలకు ప్రతి రూపమైన ఉగాది సందర్భంగా శ్రీ శోభకృత్ నామ అంత శోభయ మానంగా విరిజిల్లాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని ఈ సంవత్సరం అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాధించాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందడంలో సంతృప్తినిచ్చిందని ఈ యేడు కాలంతో ప్రమేయం లేకుండా కాళేశ్వరం జలాలతో కాలువలు, చెరువులు, కుంటల్లో నీళ్లు సమృద్ధిగా నిండి ఉన్నాయని తెలిపారు. రైతులు ఆనందంతో పాడి పంటలతో వర్ధిల్లాన్నారు. ఈ కొత్త సంవత్సరం పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని మంత్రి హరీష్‌రావు కోరుకున్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## 24న నిరసనను విజయవంతం చేయండి

**ఉపాధ్యాయులతో టిపిటిఎఫ్ బాధ్యులు**

**పుల్కల్, మార్చి 21, ప్రభాతవార్త:** ఈ నెల 24న సంగారెడ్డిలో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ టిపిటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామ కృష్ణ, జయకృష్ణలు సూచించారు. టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమకు ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. సంగారెడ్డిలోని కలెక్టర్ కార్యాలయ ముందు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సప్లిమెంటరీ మెడికల్, సరేండర్, భవిష్య నిధి, పార్ట్ ఫైనల్స్ లోన్లు, టిఎస్‌జిఎల్ఐ లోన్లు తదితరాలను సాధించుకునేందుకు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో ప్రతి ఉపాధ్యాయులు విధిగా పాల్గొని నిరసనను విజయవంతం చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జి సుభాష్ బాబు, చౌటకూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు యం శ్రీకాంత్‌గౌడ్, యం రవీందర్ పాల్గొన్నారు.



తైక్వాండో ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్

## జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి తెలంగాణకు మంచి పేరు తేవాలి

**జిల్లా పరిషత్ చైర్మన్ : రోజాశర్మ**

**సిద్దిపేట రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** 36వ జాతీయస్థాయి సబ్ జూనియర్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన సిద్దిపేట జిల్లా తైక్వాండో అసోసియేషన్ విద్యార్థులు జి.వేదాక్షరి, కె.చరణ్ దీప్‌లను జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, జిల్లా తైక్వాండ గౌరవాధ్యక్షులు వేలేటి రాధాకృష్ణ శర్మ, జిల్లా తైక్వాండో ఉపాధ్యక్షులు డాక్టర్ రాంమోహన్‌లు మంగళవారం అభినందించారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 25 నుంచి 27వ వరకు ఒరిస్సా రాష్ట్రంలోని కటక్‌లో జరిగే ఛాంపియన్షిప్లో తెలంగాణ నుంచి సిద్దిపేట విద్యార్థులు ప్రాతినిథ్యం వహిస్తున్నారని జిల్లా తైక్వాండో కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి తెలంగాణకు సిద్దిపేటకు మంచి పేరు తేవాలన్నారు. మంత్రి హరీష్‌రావు సిద్దిపేటలో క్రీడాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు.

## రామవరంను మండల కేంద్రంగా ప్రకటించాలి

**సర్పంచ్ బానోతు సంతోష్‌నాయక్**

**అక్కన్నపేట, మార్చి21, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలంలోని రామవరం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కపూర్‌నాయక్‌తండా సర్పంచ్ బానోతు సంతోష్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున గ్రామంలో జరిగిన గ్రామ సభలో తీర్మాణం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష్ మాట్లాడుతూ కపూర్‌నాయక్‌తండా నుండి అక్కన్నపేటకు వెళ్లాలంటే కనీసం బస్సు సౌకర్యం లేదని, ఈ ప్రాంత ప్రజల అభిప్రాయం మేరకు రామవరం చుట్టుపక్కల గ్రామాలను కలుపుని రామవరాన్ని మండల కేంద్రంగా ప్రకటిం చాలన్నారు. రామవరం ను మండల కేంద్రంగా ప్రకటించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఫ్యాక్స్ పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవినాయక్, లక్ష్మన్‌నాయక్, అనిల్‌నాయక్, మోర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళాలు కాటన్‌తో చేసిన వస్తువులనే వాడాలి

**జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ**



బుతుప్రేమలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

**కొండపాక, మార్చి 21,ప్రభాతవార్త :** మహిళాలు బుతుస్రవం సమాయంలో కాటన్‌తో తయారుచేసిన వస్తువులను మాత్రమే వాడాలని జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ సూచించారు. మంగళవారం కొండపాక రైతు వేదికలో నిర్వహించిన బుతు ప్రేమ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బుతు సమయంలో ప్యాడ్స్ వాడకుడదని దానివల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తె అవకాశం ఉందన్నారు. కాటన్‌తో తయారు చేసిన వస్తువులను మాత్రమే వాడి పర్యావరణ పరిరక్షణకు తొడ్పడాలని కోరారు. కాటన్‌తో తయారు చేసిన వస్తువులను మాత్రమే వాడుతమని మహిళాలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, సిద్దిపేట సిపి శ్వేత, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొల సద్గుణలు పాల్గొని మాట్లాడుతూ బుతుప్రేమ కార్యక్రమాన్ని ఎక్కువగా ప్రచారం నిర్వహించి ప్రతి మహిళకు అవగహన కల్పించాలని కోరారు. ప్యాడ్స్ వాడడంవల్ల ఎన్నో రకాల వ్యాధుల భారిన పడడమే కాకుండా పర్యావరణనికి హాని కలిగిస్తాయన్నారు. సర్పంచ్ చిట్టి మాధురి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు, కార్యక్రమంలో మహిళ సంఘాల సభ్యులు, ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగకు ప్రభుత్వం ఏర్పాట్లు

**-ముస్లిం మత పెద్దలతో ఎమ్మెల్యే మాణిక్‌రావు**

**జహీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** మహ్మదీయులు నిష్టనియమాలతో ఘనంగా జరుపుకునే రంజాన్ పండగ పర్వదినాలను పురష్కరించుకుని ప్రభుత్వం తగు ఏర్పాటు చేస్తుందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. మంగళవారం రంజాన్ పండగ ఏర్పాట్లపై ఎమ్మెల్యే మాణిక్‌రావు పోలీసు అధికారులు, ముస్లిం మైనార్టీ మత పెద్దలతో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండగను ఘనంగా జరుపుకునేలా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం అందిస్తున్న సహకారం ఈ మారు సైతం అందిస్తుందన్నారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపడతారని, మజీదుల వద్ద, రాత్రిళ్లు రోజా విడితే ప్రాంతాల వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా, విద్యుత్ వెలుగులు విరజిమ్మేలా చర్యలు తీసుకుంటామన్నారు. తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. సమావేశంలో జహీరాబాద్ డిఎస్‌పి వి రఘు, సిఐ తోట భూపతి, తహసీల్దార్ జయస్వామి, ముస్లిం మైనార్టీ నాయకులు షేఖ్ ఫరీద్, సయ్యద్ మోహియోద్దిన్, ఎస్ఐలు పాల్గొన్నారు.



మైనార్టీ మత పెద్దలు, పోలీసులతో రంజాన్ పండుగపై చర్చిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

# యుద్ధ ప్రాతిపదికన మత్స్యకారుల నమోదును పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** మంత్రి హరీష్‌రావు ఆదేశానుసారం మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుబాలు మత్స్యసంపద ద్వారా గరిష్టంగా లబ్ధి పొందాలనేది రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం మత్స్యకారుల సంఘాల సభ్యత్వ నమోదుపై జిల్లా మత్స్యశాఖ, జిల్లా పంచాయతీశాఖ అధికారులు, జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకార సంఘాలలో మత్స్యకారులకు సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని మత్స్యశాఖ అధికారులకు తోడ్పాటు అందించేందుకు జిల్లా పంచాయతీ శాఖ అధికారులు ఎంపిఓ, కార్యదర్శులు పని చేయాలన్నారు. మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో గంగపుత్ర, ముదిరాజ్ కులస్తులల్లో 18 సంవత్సరాలు నిండి 55 యేండ్లలోపు వయసున్న పురుషులు మత్స్యశాఖ సహకార సంఘంలో అర్హులన్నారు. అత్యంత పారదర్శకతతో న్యాయ పద్ధతిలో అర్హుల పేర్లను తయారు చేసేలా గ్రామ ప్రజాప్రతినిధులు, కుల పెద్దమనుషులు చూసుకోవాలన్నారు. అర్హుల జాబితా తయారీ తర్వాత మత్స్యశాఖ అధికారులు వచ్చి చేపలు పట్టడం, వలలు విసరడం, ఈత కొట్టడం తదితర రంగాలలో అవసరమైన శిక్షణ ఇస్తారని తెలిపారు. పూర్తి శిక్షణ తర్వాత టెస్ట్ నిర్వహించి అందులో పాస్ అయితే సభ్యత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి యుద్ధ ప్రాతిపదికన నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ తదితరులు మాట్లాడారు. సమీక్షలో జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, జిల్లా పంచాయతీ అధికారి దేవకిదేవి, వివిధశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**రాష్ట్రంలో ఆదర్శంగా ఆటో నగర్ ఇండస్ట్రియల్ పార్క్**

రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా 25 ఎకరాల స్థలంలో రూ.15 కోట్లతో మంత్రి హరీష్‌రావు సిద్దిపేట ఇండస్ట్రియల్ పార్క్‌లో మోడల్ ఆటోనగర్‌ను నిర్మించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. ఆటోనగర్‌లో నిర్మాణ పనులు తుది దశకు చేరుకోవడంతో కలెక్టరేట్‌లో ఆటోనగర్ యూనియన్ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆటోనగర్‌లో ఉన్న షాప్ ఓనర్లకు మాత్రమే అర్హులన్నారు. టిఎస్ఐఐసి సంస్థ పరిశ్రమలకు లీజ్ పద్ధతిలో అందజేస్తామని ట్రేడ్ లైసెన్స్ ఫోటో కాఫితో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారీగా ప్రాధాన్యత పద్దతిలో సర్టిఫికెట్లు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఆటోనగర్ యూనియన్ నాయకులు త్వరగా దరఖాస్తు చేసుకొని యుద్ధ ప్రాతిపదికన అర్హులను గుర్తించి సర్టిఫికెట్లు అందిస్తామన్నారు. ఎవైన సమస్యలు ఉంటే మంత్రి సమక్షంలో చర్చించి పురష్కరించుకోవాలన్నారు.

# కాంగ్రెస్ కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం

**కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లిన యువజన కాంగ్రెస్ నాయకులు**
**మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్**

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి21 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం టీఎస్‌పీఎస్సీ ప్రశ్నా పత్రాల లేకేజీపై చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. డీసీసీ కార్యాలయం నుండి ర్యాలీగా బయల్దేరిన యువజన కాంగ్రెస్ నాయకులను కలెక్టరేట్ గేట్ వద్దే ఆపాలని పోలీసులు పెద్దఎతునతన బ్యారికేట్లు ఏర్పాటు చేసి భారీగా పోలీసులను మోహరించారు. అక్కడ పోలీసులు, యువజన కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట జరగగా ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరనం ఏర్పడింది. పోలీసుల కంచెలను దాటుకొని యువజన కాంగ్రెస్ నాయకులు కలెక్టరేట్ ప్రాంగణంలోకి చేరుకొని వారి నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ ప్రశ్నా పత్రాల లీకేజీ వ్యవహారం మొత్తం మంత్రి కేటీఆర్ కార్యాలయం నుండి జరిగినట్లు తెలుస్తుందని, దీనిలో పూర్తిస్థాయిలో ఆయన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నట్లు ఇప్పటికే వార్తలు వస్తున్నాయన్నారు. ఇదే విషయాన్ని పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చెప్పడం జరిగిందని, ఈ వ్యవహారం అంతటికీ బాధ్యత తీసుకొని మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేయడం ద్వారానే విష్పక్షంగా విచారణ జరుగుతుందన్నారు. అలాగే దీనివల్ల నష్టపోయిన విద్యార్థులందరికీ మళ్లీ పరీక్షలు రాసే వరకు అన్ని రకాల ఏర్పాట్లు ప్రభుత్వమే ఉచితంగా కల్పించాలన్నారు. అలాగే దీనిపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు రమేష్‌గౌడ్, నర్సాపూర్ అసెంబ్లీ అధ్యక్షులు రియాజ్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీధర్, మహేష్, సంతోష్, మధుసూదన్‌గౌడ్, శ్రీకాంత్, రాకేష్, సతీష్, మండలాల అధ్యక్షులు ఆదిల్, రాజు, మధుసూదన్‌రెడ్డి, ఉదయ్, భానుచందర్, రాజేందర్, దంసింగ్, సుధాకర్, కృష్ణ, శ్రీనివాస్, రాజు, రమేష్, ఫస్సీ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ముందు నిరసన తెలుపుతున్న యువజన కాంగ్రెస్ నాయకులు



పోలీసులకు, యువజన కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట దృశ్యం



అధికారులతో కలిసి దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

## అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

**మునిపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:** అకాల వర్షాలతో కంకోల్, మొగ్ధంపల్లిలలో దెబ్బతిన్న ఉల్లి, శనగ మామిడి, బొప్పాయి, జామ, నిమ్మ, టమాట తదితర పంటలను ఆయ శాఖల అధికారులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే క్రాంతికిరణ్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అకాత వర్షం కారణంగా పంటలు దెబ్బతిన్నాయని ఎమ్మెల్యేతో రైతులు మొరపెట్టుకున్నారు. కనీసం పెట్టుబడి కూడా రాలేదని, కౌలుకు తీసుకుని పంటలు వేసినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అందుకు అకాల వర్షాలు రైతులను నట్టేట ముంచాయన్నారు. అందుకు పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయంలో వ్యవసాయ ఉద్యానవన శాఖల అధికారులు క్షత్ర స్థాయిలో పంటలను పరిశీలించి దెబ్బతిన్న పంటల వివరాలను నివేదిక రూపంలో అందించాలని ఆదేశించారు. మండలంలో ఆయా గ్రామాలకు సంబంధించి ఇప్పటికే పంటలను పరిశీలించి మొత్తం 86 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు గుర్తించినట్లు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ఎస్‌వో సునీత, సైంటిస్టులు డాక్టర్ సుచరిత, హరికాంత్, మాధవి, జడ్పీటీసీ మీనాక్షి, తహసీల్దార్ శివకుమార్, ఎంపిడివో అంజనీదేవి, ఆర్టికల్చర్ అధికారులు కీర్తి, స్పందన, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సతీష్, ప్రధానకార్యదర్శి శశికుమార్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆనంద్, మాజీ ఎంపిపి చంద్రన్న, సర్పంచులు విశ్వనాథం, అశోక్, రమేష్, శ్రీనివాస్, వీరన్నపాటిల్, ఏఈవోలు సంగీత, లావణ్య, బిఆర్ఎస్ నాయకులు విఠల్, పిల్లోడి నగేష్, మునిపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

**అల్లాదుర్గం, మార్చి21 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారా అని వైద్యాధికారి అశ్వినిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కేంద్రంలో 30-80 మంది మహిళలు చికిత్సలు చేయిం చుకునేలా చూడాలని సూచించారు. ఆరోగ్య మహిళా కేంద్రాలలో మహిళలకు అన్ని రకాల చికిత్సలు నిర్వహించడం జరుగుతుందని, తీవ్రమైన సమస్యలు ఉన్నవారిని జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల కోసం మహిళా డాక్టర్లు ప్రత్యేకంగా ఉంటారని, ఏ సమస్యలు ఉన్నా ఈ మహిళా డాక్టర్ల దృష్టికి తీసుకెళ్లి వైద్య సేవలు పొందాలని సూచించారు. మహిళలు ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కేంద్రానికి వచ్చి వైద్య సేవలు పొందాలన్నారు. అనంతరం మండల పరిధిలోని చిల్వెర గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం అదే గ్రామంలో నర్సరీని పరిశీలించి 90 శాతం మొక్కలు ఉండటంతో 100 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మాందాపూర్ గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. 30 శాతం వరకే మొక్కలు ఉండటంతో ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నర్సరీల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్నా వీటిని సరంక్షించడంలో ఇంత నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని, వెంటనే మెమో జారీ చేయాలని మండల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశ్విని, ఇంచార్జి ఎంపీడీవో సయ్యద్, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మా పల్లెగోసను తీర్చండి

**కార్యాలయం ఎదుట గ్రామస్థులు ఆందోళన**

**అక్కన్నపేట, మార్చి21, ప్రభాతవార్త**

హుస్నాబాద్ పట్టణానికి దగ్గరిపట్టులో ఉండే మా చౌటపల్లి గ్రామాన్ని ఉత్తిపుణ్యానికి కొత్తగా ఏర్పడ్డ అక్కన్నపేటలో కలిపి తీవ్ర అన్యాయం చేశారని ఇపుడు కొత్తగా అక్కన్నపేటలో కొనసాగిన రెవెన్యూ గ్రామాలను నాలుగింటిని తిరిగి హుస్నాబాద్‌లో విలీనం చేస్తూ సోమవారం తెలంగాణ ప్రభుత్వం జివో జారీ చేసిన విషయంపై భగ్గున మండిపడ్డ చౌటపల్లి గ్రామస్థులు తమ గ్రామ సర్పంచ్ గద్దల రమేష్‌తో పాటు ఉపసర్పంచ్ కొత్తకొండ పోశెట్టి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షున్ని పంచాయితీ కార్యాలయంలోనే నిర్బంధించి మీరు ఏం పీకుతున్నారంటూ గరంగరంగా ఆవేశంతో రగిలిపోయారు. మంగళవారం చౌటపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలోనే వారిని నిర్బంధించి బయట గ్రామస్థులు ఆందోళణ చేపట్టి చౌటపల్లి గ్రామాన్ని హుస్నాబాద్ మండలంలో విలీనం చేయాలంటూ నినదిస్తూ డిమాండ్ చేశారు.



చౌటపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ గద్దల రమేష్‌తో పాటు ప్రజాప్రతినిధులను నిర్భందించిన

# గుండెపోటుతో చనిపోతున్న వారిని సీపీఆర్ ద్వారా రక్షించొచ్చు : ఎమ్మెల్యే



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**మెదక్ అర్బన్, మార్చి21 ప్రభాతవార్త :** ఆకస్మికంగా గుండెపోటుతో చనిపోతున్న వారిని సీపీఆర్ నిర్వహించడం ద్వారా రక్షించవచ్చని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ప్రాణం కన్నా విలువైనంది ఏదీ లేదని, మన చుట్టు ప్రక్కల వారు ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలిపోతే వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారమిస్తూ, వాహనం వచ్చే పది నిమిషాల వరకు సీపీఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు జీవితాన్ని, కుటుంబాన్ని కాపాడగలిగిన వారమవుతామని అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో ప్రజాప్రతినిధులు, హెల్త్ వర్కర్స్‌కు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన అలవాట్లు, తినే ఆహారం, వాతావరణం తదితర కారణాల దృష్ట్యా 50 ఏళ్ల లోపు వారికి కూడా గుండెపోటు వస్తుందని, గుండెపోటు వచ్చిన వారికి వైద్యుని కొరకకు వేచి చూడ కుండా వెంటనే సీపార్ నిర్వహించడం ద్వారా మరణాలు తగ్గించవచ్చని అన్నారు. సీపీఆ ర్‌పై శిక్షణ పొందిన ట్రైనర్లతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వారు తిరిగి ఇతరులకు శిక్షణ ఇస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అంత్యంత ప్రాధాన్యతన ఇస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పుట్టబోయే బిడ్డ నుండి అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ఇటీవల వయస్సుతో నిమిత్తం లేకుండా చాలా మంది గుండెపోటుతో చనిపోతున్నారని, వారికి సకాలంలో సీపీఆర్ నిర్వహించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని అన్నారు. జిల్లాలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనీ బృందాల ద్వారా శిక్షణ ఇస్తున్నామని, ముందుగా ఇక్కడ ప్రజాప్రతినిధులు, హెల్త్ వర్కర్స్‌కు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దశల వారీగా పోలీసు, మున్సిపల్ సిబ్బంది, పంచాయితీ రాజ్ సిబ్బందికి శిక్షణ ఇస్తామన్నారు. సీపీఆర్ నిర్వహించే ఆ వ్యక్తి నిజంగా గుండెపోటుకు గురయ్యారా అని గుర్తించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ సీపీఆట్ అంటే ప్రజల్లో చాలా మందికి అవగాహన వచ్చిందని, కానీ ఎలా చేయాలో తెలియదన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీపీఆర్ ఎలా నిర్వహించాలో అవగాహన కల్పించారు. అనంతరం ఒక వ్యక్తిని ఎలా కాపాడాలో లైవ్ డెమో ఇచ్చి 108 వాహనం ద్వారా స్ట్రెచర్‌పై తీసుకెళ్లారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ లావణ్యరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేకర్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, వైద్యాధికారులు, ఆశాలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలను నాటుతున్న అటవీ శాఖ అధికారులు

## నాటిన మొక్కలను సంరక్షించుకోవాలి

**పెద్దశంకరంపేట, మార్చి 21 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఫారెస్ట్ రేంజ్ఆఫీసర్ వికాస్ అన్నారు. మంగళవారం స్థానిక ఫారెస్ట్ రేంజ్ కార్యాలయలో ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం మాట్లాడారు. మొక్కలపైనే మానవాళి మనుగడ ఆధారపడి ఉందన్నారు. చెట్లను నరకడం వల్ల మన ఆయుష్షును మనమే తగ్గించుకున్నట్లేనని పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతిని కరువు కాటకాలు ఏర్పడుతున్నాయన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ ఐదు మొక్కులు నాటి బాధనయతగా సరంక్షిస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. మండలంలోని పల్లెలన్నీ పచ్చని చెట్లతో కళకళలాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బీవో ప్రవీణ్, మనస్విని, ప్రవంతి తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీ పంతులు

**పెద్దశంకరంపేట, మార్చి 21 ప్రభాతవార్త:** ఈ నెల 23న పెద్దశంకరం పేట మండలంలో నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయ వంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆసూరి మురళీ పంతులు అన్నారు. మంగళవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజులతో పాటు సర్పంచులు, ఎంపీటీసీ లతోపాటు ప్రజాప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో హాజరై మాట్లాడారు. ఈ నెల 23న జరగే ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథు లుగా జిల్లా ఇంచార్జి ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి హాజరవుతారన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌పార్టీ క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేదిశగా ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆత్మీయ సమ్మేళనాలు జరుగు తున్నాయన్నారు. ప్రభుత్వ అభివృద్ధికార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లేం దుకు ఉపయోగపడతాయన్నారు. ఈ సమ్మేళనానికి పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## బాగా చదువుకుని పాఠశాలకు గుర్తింపు తేవాలి

**జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త**



విద్యార్థులతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త

**శివ్వంపేట, మార్చి 21 ప్రభాతవార్త:** మంగళవారం శివ్వంపేటలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త సంద ర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో కాసేపు ముచ్చ టించారు. చక్కగా చదువుకొని మండలానికి, తల్లిదండ్రులకు గుర్తింపు తేవాలని విద్యార్థులకు సూచించారు. ఈ మండలంలోని పదిలో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు రూ. 10 వేలు, ద్వితీయ స్థానంలో ఉన్న టాపర్లకు 5 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తానని చెప్పారు. మండలంలో ఉన్న 650 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల ప్యాడ్స్‌తో పాటు జామెంట్రీ బాక్స్‌లు, పెన్నులు త్వరలో విద్యార్థులకు అందజేస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో సర్పంచి పి.శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి రాజిపేట పద్మ వెంకటేష్, ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్, వార్డు సభ్యులు పోచాగౌడ్, వంజరి కొండల్, కె. లక్ష్మీనారాయణ, కుంట రాజు, జ్యోతి సింహం, పంబాల సంతోష్, నాయకులు లక్ష్మీనర్సయ్య, ముద్దగల్ల రాజు, ఖదీర్, గౌరీశంకర్, అశోక్, శేక్‌అలీ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

### దేవాలయ నిర్మాణానికి రూ.51 వేల విరాళం...

**శివ్వంపేట, మార్చి21 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండలం ధర్మారం గ్రామం లో నూతనంగా నిర్మించ తలపెట్టిన ఉమాలింగేశ్వర స్వామి దేవాలయానికి జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త రూ. 51 వేలు నిర్వాహకులకు మంగళవారం అందజేశారు. సర్పంచి శంకర్‌రెడ్డితోపాటు ఆలయ నిర్వాహకులు శివ్వం పేటకు వచ్చి జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్తను మర్యాదపూర్వకంగా కల వడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్‌గుప్తను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా శివ్వంపేటలో పంచాయతీ కార్మికు రాలు సైదమ్మ కుమారుడివివాహానికిగాను మహేష్‌గుప్త 10 వేల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల పరిధిలోని రత్నాపూర్ గ్రామా నికి చెందిన చెమ్మని మల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మహేష్‌గుప్త అక్కడి ఎంపీటీసీ సభ్యులు వాణి రామ్మోహన్ రెడ్డి, సర్పంచి బొగ్గుల సాలమ్మ ఆధ్వర్యంలో 5 వేల రూపాయల నగదు ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులను వారి ఇంటికి పంపించారు. కార్యక్రమంలో సర్పంచి పత్రాల శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి పద్మ వెంకటేష్, మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు జి. శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కృష్ణారావు, ముద్దగళ్ల లక్ష్మీనర్సయ్య, ముద్దగళ్ల రాజు, వంజరి కొండల్, పోచాగౌడ్, ఖదీర్, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట మున్సిపాలిటీలో కొనసాగుతున్న కంటివెలుగు....

## కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించిన కౌన్సిలర్

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 21, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీలో కంటివెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. మంగళవారం 5 వార్డులో పరిధిలోని స్నేహ డిగ్రీ కళాశాలలో కంటివెలుగు శిబిరాన్ని 5వ వార్డు కౌన్సిలర్ చంద్రపు శోభకొండల్‌రెడ్డి సొసైటీ చైర్మెన్ బాదె చంద్రం, మాజీ ఏఎంసీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, క్యాంపు ఇంచార్జి కుమారి, డాక్టర్ శ్రావణితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు పట్టణంలోని 12 వార్డులకు గాను 11 వార్డులలో కంటి వెలుగు శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈరోజు చివరిగా 5వ వార్డులో ప్రారంభించడం జరిగిందన్నారు. పట్టణంలో కంటి పరీక్షలు చేయించుకోని వారు ఎవరైనా మిగిలిఉంటే ఈ శిభిరంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్స్ బొర్ర అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, గజవాడ నాగరాజు, దేమె యాదగిరి, చిలుక గంగాధర్, వార్డు ఆఫీసర్ శ్రీనివాస్, నాయకులు చంద్రపు కొండల్‌రెడ్డి, చింతల యాదగిరి, మల్యాల కిషన్, దేవుని రాజు, మెప్మా రిసోర్స్ పర్సన్ రూప, కంటివెలుగు సిబ్బంది, అంగన్‌వాడి టీచర్‌లు, ఆశావర్కర్‌లతో పాటు పలువురు ఉన్నారు.



కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ శోభ కొండల్‌రెడ్డి

# జనచైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు నర్సమ్మ**

**కొల్చారం, మార్చి 21 ప్రభాతవార్త:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక, సామ్యవాద, లౌకిక న్యాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జన చైతన్య బస్సు యాత్రను జయ ప్రదం చేయాలని సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కె.నర్సమ్మ అన్నారు. మంగళవా రం కొల్చారంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా చైతన్య బస్సు జాత పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా నర్సమ్మ మాట్లాడుతూ మార్చి 24వ తేదీన నిజామాబాద్ జిల్లాలో జన చైతన్యయాత్ర మూడోది ప్రారంభమై మెదక్ జిల్లాకు 25వ తేదీన రామాయంపేటమండలానికి ఉదయం 10 గంటల చేరుకుంటుందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొ రేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై



బస్సు జాత పోస్టర్ ఆవిష్కరిస్తున్న నర్సమ్మ తదితరులు

భారం మోపుతుందన్నారు. నిత్యావసరాల ధరలు మూడు రెట్లు అధికంగా పెంచారని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకానికి రూ. 2 లక్షల కోట్లు కేటా యించాలని, ఏటా 200 దినాలు కల్పించాలని, కూలీ రోజుకు రూ. 600 ఉండాలని ప్రజలు కోరుతుండగా అందుకు విరుద్ధంగా ఉపాధి హామీ పథకాన్ని ఎత్తేస్తోందన్నారు. మోడీ విధానాల వల్ల ఏటా 12,600 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, కనీస మద్ధతు ధర చట్టం చేయాలని, ఏటా ఏకకాలంలో రుణమాఫీ చేయా లని, 2006 అటవీహక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. మత సామరస్యాన్ని కాపా డాల్సిన బీజేపీ ప్రభుత్వం ప్రజలు మధ్య నిరం తరం చీలికలు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుందని, ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడం ద్వారా రిజర్వే షన్లను ఎస్సీ, ఎస్టీ, బీసీలు కోల్పోతున్నారన్నారు. వీటన్నింటినీ ఎదుర్కొనేందుకు సీపీఎం పార్టీ జన చైతన్యయాత్రల పేరుతో వ్యాప్తంగా ప్రచారం చేయ డానికి పూనుకుందన్నారు. 25వ తేదీన మెదక్ జిల్లాలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయడానికి కార్మికులు,ప్రజలు, రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు. కార్య క్రమంలో మండల కార్యదర్శి సత్తయ్య, రాములు, శేఖర్, రాజు, చింతల అంజయ్య పాల్గొన్నారు.



చిన్నశంకరంపేట-మెదక్ రహదారిపై కమ్మేసిన మంచు

## కమ్మేసిన మంచు దుప్పటి

**చిన్నశంకరంపేట, మార్చి 21, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మంగళ వారం మంచు దుప్పటి కమ్మేసింది. ఉదయం ఎనిమిది గంటలైన రోడ్డు కనిపించని స్థితి. మండల చేగుంట-మెదక్ ప్రధాన రహదారిపై మంచు కమ్మేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కాని ప్రకృతి అందాలు ఈ మంచుకి అద్భుతంగా కనిపించాయి. ఆ దృశ్యాలను యువకులు వారి సెల్‌ఫోన్లలో చిత్రికరించడానికి పోటీ పడ్డారు.

## పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి



జడ్పీ పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న డీఈవో

**చిన్నశంకరంపేట,మార్చి 21, ప్రభాతవార్త:** పదవ తరగతిలో విద్యార్థులు రాణించి వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో పలు రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశిలించారు. మన ఊరు-మన బడి కింద ఎంపికైన పాఠశాలలో అదనపు గదులు, మౌళిక వసతుల పనులను వేగవం తంగా పూర్తి చేసి, వచ్చే విద్యాసంవత్సరంలో విద్యార్థులు చదువుకునేందుకు సిద్ధం చేయాలన్నారు. డిఈవో రాధాక్రిష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పట్టణ సర్పంచి రాజి రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథంచారి, ఉపాధ్యాయులు చంద్రం, రాజ్ కుమార్, శ్రీకాంత్, నాగరాజుతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయండి

**చిన్నశంకరంపేట, మార్చి 21, ప్రభాతవార్త:** భాగ్యనగరంలో ఈ నెల 24న విద్యుత్‌సౌధ ఎదుట తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని చిన్న శంకరంపేట మండల విద్యుత్ జెఏసి పిలుపునిచ్చింది. మంగళవారం విద్యుత్ జెఏసి సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖలోని రెగ్యులర్ సిబ్బందికి అందిస్తున్న వేతనాలకు సమానంగా ఆర్టిజన్ సిబ్బందికి కూడ అందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టిజన్‌ను రెగ్యులర్ చేస్తామని చెప్పిన వారు ఇప్పటి వరకు వేతనాలను అందించలేదని, ఇందుకు నిరసనగా రాష్ట్ర విద్యుత్ జెఏసి పిలుపు మేరకు విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల ఆర్టిజన్, కార్మికులు భాగ్యనగరంలోని విద్యుత్ సౌధ ఎదుట రాష్ట్ర స్థాయిలో తలపెట్టిన ధర్నాను పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని కోరారు. యూనియన్‌లకు అతీతంగా ఈ ధర్నాలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో యెగ్గడి బిక్షపతి, డప్పు నర్సింలు, శంకర్‌గౌడ్, దేవేందర్, కృష్ణాగౌడ్, బాబు, శ్రీనివాస్, లింగస్వామి, ఆంజనేయులు ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఉగాది

**చిన్నశంకరంపేట, మార్చి 21, ప్రభాతవార్త:** ఉగాది పండుగను పురస్క రించుకొని మండల పరిధి చందాపూర్, మల్లుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మంగళవారం ఉగాది పచ్చడిని చేసి త్రాగారు. అనంతరం విద్యార్థులు ఆట,పాటలతో నృత్యాలతో అలరించారు. తెలుగు నూతనసంవత్సర శుభాకాంక్షలను తెలుపుతూ, విద్యార్థులు చదువులో రాణించాలని, ఉన్నత శిఖరాలను చేరాలని ఉపాధ్యాయులు భగవంతుడిని ప్రార్థించారు. ఉపాధ్యాయులు జహిరోద్దిన్, స్వప్న,నరేష్ గౌడ్, టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ఇమ్మడి నరేష్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**జగదేవ్‌పూర్, మార్చి 21 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణమూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులు సైబర్ నేరాల వల్ల మోసపోకుండా జాగ్రత్త వహించాలని, అపరిచిత వ్యక్తులకు బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ వివరాలను, ఫోన్‌కు వచ్చే ఓటిపిలను వెల్లడించవద్దని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాల నుంచి కాపాడుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చూడాలని అన్నారు. ఏదైనా ఆపద సంభవించినప్పుడు 100 డయల్ చేసి పోలీస్ శాఖ నుండి సహాయాన్ని పొంది రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

### బిసి బాలుర సంక్షేమ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

**దుబ్బాక, మార్చి 21, ప్రభాతవార్త:** దుబ్బాక మండల పరిధిలోని హబ్సీపూర్ గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే బిసి గురుకుల సంక్షేమ పాఠశాలను మంగళవారం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం విద్యార్థులతో కలసి భోజనం చేశారు. వసతి గృహానికి గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఫ్యాన్‌లను అందించారు. వసతి గృహన్ని, పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి రాత్రి విద్యార్థులతో కసలి వసతి గృహంలో బాస చెయనున్నారు. వీరి వెంట బిజెపి నాయకులు మంచ్చ శ్రీనివాస్, కిష్టంగారి సుభాస్ రెడ్డి, షాదుల్ల స్వామి, దూలం వెంకట్ గౌడ్, రామేష్ రెడ్డి, సుంకోజి ప్రవీణ్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

## బిఆర్ఎస్‌ను విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యేకు లేదు

**దుబ్బాక, మార్చి21, ప్రభాతవార్త:** బిఆర్ఎస్‌ని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యే రఘునందన్ రావుకి లేదని దుబ్బాక జడ్పిటిసి కడతాల రవిందర్ రెడ్డి, జిల్లా బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి అన్నారు.మంగళవారం దుబ్బాక మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ టిఎస్‌పిఎస్ పేపర్ లీకేజిపై సోమవారం బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు నిరసనదీక్షకు కార్యకర్తలు లేకుండా విద్యర్థులతో ధర్న చేయడం సిగ్గుచేటన్నారు. పేపర్ లీకేజీపై కనీస అవగాహనలేని రఘునందన్ రావు మంత్రి కేటిఆర్‌ని విమర్శించడం ముమ్మటికి రాజకీయ దురుద్దేశ మన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి సోంత రాష్ట్రంలో 12 సార్లు పేపర్ లీకైంది అయినప్పటికి గుజారత్‌లో ఏ ఒక్క మంత్రి అయిన రాజీనామ చేశారా అని ప్రశ్నించారు. బిజెపికి ఒక్క నిబంధన బిఆర్ఎస్‌కి ఒక నిబంధనానా అని ప్రశ్నించారు. ప్రభుత్వ సంస్థలపై ఏ మాత్రం అవగాహన లేకుండా నోటకి ఎది వస్తే అదే మాట్లాడుతూ యువతను తప్పుతొవ్వ పట్టించడం మానుకోమ్మని ఘాటుగా బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. బిజెపి అధిష్టనంలో ఎమ్మెల్యే రఘునందన్ రావుకి గుర్తింపు లేదని ఆరోపించారు. బిజెపి అధిష్టనం అదాని అంబానిలకోసమే పనిచేస్తుంది తప్ప భారత దేశ ప్రజల భవిష్యత్‌ని బజారు పాలు చేస్తుందని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ వచ్చె ఎన్నికల్లో దేశంలో అధికారంలోకి రాగానే అన్ని రంగాలినన అభివృద్ది చెసేందుకు కేసిఆర్ కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల్లో అనేక అబద్దపు హామీలు ఇచ్చి గద్దెనెక్కవని ఇచ్చిన హామీలను మరిచిన నీవు మైకులు కనబడితే చాలు అదిచేస్తా ఇది చేస్తా అంటూ నోటికి ఎది వస్తే అది ఎంత దోరికితే అంత మాట్లాడమే తప్ప దుబ్బాక అభివృద్దికి ఏ ఒక్క రూపాయి తీసుకు వచ్చిన దాకలు లేవన్నారు. దుబ్బాక యువతను రెచ్చగొట్టడమే తప్ప యువతకు ఇస్తానన్నా నిరుద్యోగ బృతిని ఇంత వరకు ఎందుకు అందించడం లేదన్నారు. వచ్చె దుబ్బాక ఎన్నికల్లో రఘునందన్ రావుకి కనీస డిపాజీట్ కూడ దక్కదన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బానాల శ్రీనివాస్, ఎంపిటిసి ఆస్క రవి, రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి, కొత్త కిషన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పందరి రాజాలక్ష్మన్ రావు, ఆత్మకమిటి మాజీ చైర్మన్ సంజీవ రెడ్డి, నాయకులు చిర్ర యాదగిరి, రాజలింగం గౌడ్, మనోహర్ రెడ్డి, స్వామి, కిష్టయ్య, నాయకులు పాల్గొన్నారు.

## వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**-టిపిసిసి డెలికేట్ సభ్యుడు జశ్వంత్‌రెడ్డి**

**జగదేవ్‌పూర్, మార్చి 21 (ప్రభాతవార్త):** ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాలకు మండలంలోని వివిధగ్రామాలలో పంటలు భారీగా దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టిపిసిసి డెలికేట్ సభ్యుడు జశ్వంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జగదేవ్‌పూర్ మండల పరిధి లోని తిమ్మాపూర్‌లో కాంగ్రెస్ నాయకులతో కలిసి వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలతో ఆయా గ్రామాల్లో వివిధ రకాల పంటలు పూర్తిగా నష్టం జరిగి రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారని, వారిని ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు. పంట నష్టం జరిగిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.20వేలు ప్రభుత్వం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కొన్యాల బాలకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవేందర్, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, అక్బర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్‌లో మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న జశ్వంత్‌రెడ్డి

## ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

**దుబ్బాక, మార్చి 21, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఉరేసుకుని మృతిచెందిన సంఘటన దుబ్బాక పట్టణంలో సోమవారం జరిగింది. దుబ్బాక ఎస్ఐ బత్తుల మహేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మాజీపేట తొమ్మిదోవ వార్డుకు చెందిన కొట్టె కనకయ్య(31)గంగిరెద్దుల వృతి చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకునే వాడు. భార్య,ముగ్గురు పిల్లలతో పాటుగా తల్లిదండ్రులతో కలసి జీవించేవాడు. గత ఆరు నెలలుగా దుబ్బాక పట్టణంలో ప్రభుత్వ మంజూరి చేసిన రెండు పడకల ఇంటిలో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో కొంతకాలంగా చేయడానికి ఏ పని దొరకక పోవడంతో కుటుంబా పోషన భారమై ఆర్థిక ఇబ్బందులకు గురై జీవితంపై విరక్తి చెంది ఇంట్లో అందరు పడుకున్నక అర్థరాత్రి ఫ్యాన్‌కి ఉరివేసుకుని మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు దుబ్బాక పోలిసుకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలిసులు మృతికి గల వివరాలను సేకరించి మృత దేహన్ని శవపరీక్ష నిమ్మితం దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య దుర్గవ్వ ఫిర్యాదు మేరకు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడని కేసు నమోదు చెయడం జరిగిందని ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## చెరువులో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

**నర్సాపూర్, మార్చి 21, ప్రభాతవార్త:** నర్సాపూర్ రాయరావు చెరువులో గల్లంతైన యువకుడు బార్గవ్ మృతదేహం లబ్యమయ్యింది. సోమవారం హైద్రాబాద్ కూకట్ పల్లికి చెందిన బార్గవ్ స్నేహితురాలితో కలిసి అర్బన్ పార్క్ సందర్శించిన అనంతరం భార్గవ్ ప్రమాదవశాత్తున రాయరావు చెరువులో పడి గల్లంతైన విషయం తెల్సిందే ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్, తమాశీల్దార్ ఆంజనేయులు రాత్రి పొదుద్పఓయే వరకు ఈత గాళ్లతో గాలించిన బార్గవన మృతదేహం లబించలేదు. అయితే మంగళవారం ఉదయం రాయరావు చెరువులో గాలింపు చర్యలు చేపట్టగా మృతి చెందిన బార్గవ్ మృతదేహం లబించిందని ఎస్ఐ శివకుమార్ తెలిపారు.ఈ మేరకు నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతుడి తల్లికి శవాన్ని అప్పగించారు. బందువుల పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.



ప్రభుత్వ విప్ శంభీపూర్ రాజుకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

## చాకరిమెట్ల దేవాలయంలో ప్రభుత్వ విప్ శంభీపూర్ రాజు ప్రత్యేక పూజలు

**శివ్వంపేట, మార్చి 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ, కార్య నిర్వహణాధికారి సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక హోమంలో పాల్గొన్నారు. పూజలు నిర్వహించిన అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. చాకరిమెట్ల దేవస్థానం పరిసరాల్లో చాలాసేపు గడిపిన శంభీపూర్ రాజు ప్రక్కనే ఉన్న సత్యనారాయణ స్వామి వ్రతాల మండపాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆంజనేయ శర్మతో పాటు ఈవో సార శ్రీనివాస్, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు పి. సుధీర్‌రెడ్డి, దేవస్థానం ప్రధాన అర్చకులు దేవదత్తు శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సహస్ర హనుమాన్ చాలీసా పారాయణం గోడపత్రిక విడుదల



హనుమాన్ చాలీసా పారాయణం గోడపత్రిక విడుదలచేస్తున్న దృశ్యం

**రామాయంపేట, మార్చి 21, ప్రభాతవార్త :** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీసహస్ర హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమ గోడ పత్రికను విడుదల చేశారు. విహెచ్‌పి ఆధ్వర్యంలో ఈనెల 28న మంగళ వారం వేలాది మంది హనుమాన్ భక్తులచే హనుమాన్ చాలీసా పారాయణం చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్ర మాలు, 108 దంపతులతో యజ్ఞ నిర్వహణ, హనుమాన్ పూజ, ప్రము ఖుల ప్రసంగాలు ఉంటాయని విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు పబ్బ సత్యనారా యణ తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గీతా గాన ప్రవచన ప్రచార కర్త బ్రహ్మశ్రీ ఎల్.వి.గంగాధర శాస్త్రి, వివిధమఠాధిపతులు, స్వామీజీలు విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి హనుమాన్ గురుస్వాములు, వేలాది హనుమాన్ మాలాధారులు, హనుమాన్ భక్తులు, పిల్లలు, పెద్దలు, యువతీ యువ కులు, విద్యార్థులు, మహిళలు అందరూ కలిసి ముక్త కంఠంతో హనుమాన్ చాలీసను పారాయణం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాతృశక్తి సంయోజిక గోపిశెట్టి అనంతలక్ష్మి, సేవా ప్రముఖ్ రామానుజ ప్రభాకర్, జిల్లా కార్యదర్శి నీల శ్యామ్, జిల్లా కోశాధ్యక్షులు ఎర్రం ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్‌రామ్‌రెడ్డి**

**కొల్చారం, మార్చి 21 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ట్రెజరీలలో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల ఆర్థిక పరమైన బిల్లులను తక్షణం అకౌంట్లలో జమ చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపును విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్‌రామ్‌రెడ్డిలు మంగళవారం ఒక ప్రకటనలో పిలుపుని చ్చారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు తమ వంతుగా హాజరైన మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్దసంఖ్యలో నిరసన వ్యక్తం చేస్తేనే ప్రభుత్వం దిగివస్తుందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సప్లిమెంటరీ, మెడికల్, సరెండర్, భవిష్య నిధి పార్ట్ ఫైనల్స్, లోన్‌లు, టీఎస్‌జీఎల్ఐ లోన్లు వంటి అనేక బిల్లులు ట్రెజరీ కార్యాలయాల్లో మంజూరుకు నోచుకోవడం లేదన్నారు. ఇటువంటి బిల్లుల మంజూరు జాప్యంతో ఉపాధ్యాయులు చాలా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అవసరానికి డబ్బులు రాక అవస్థలపాలు అవుతున్నారన్నారు. కావున మన నిరసనతో ప్రభుత్వం వెంటనే కళ్లు తెరిచేలా మన సంఖ్యా బలంతో సమస్యలను సాధించుకునేలా హాజరు కావాలన్నారు. మనం చేసే నిరసన పాలకులకు వినిపించేలా ఉండాలని కోరారు.

## గంజాయి నిందితుడికి పదేళ్ల జైలుశిక్ష

**చిన్నశంకరంపేట, మార్చి 21, ప్రభాతవార్త:** గంజాయి అమ్ముతూ పట్టు బడిన నిందితుడికి 10 ఏళ్ల జైలుశిక్ష పడినట్లు రామాయంపేట అబ్కారి శాఖ ఎస్ఐ విజయ సిద్దార్థ మంగళవారం తెలిపారు. చిన్నశంకరంపేట మండలం కుర్మపల్లి గ్రామానికి చెందిన నాగులపల్లి యాదగిరి 27.10.2017వ సంవత్సరంలో 600 గ్రాముల ఎండు గంజాయి అమ్ముతూ అప్పటి అబ్కారి శాఖ ఎస్ఐ రాధకిషన్‌కు పట్టుబడటంతో అతడిపై కేసు నమోదు చేశారు. వాదోప వాదనలు విన్న జిల్లా న్యాయమూర్తి లక్ష్మీ శారద జైలు శిక్షతో పాటు, రూ.50వేల రుపాయల జరిమాన విదించినట్లు ఎస్ఐ తెలిపాఉ. ప్రభుత్వం నిషేదించిన గుట్కా,మత్తు పదార్థాలను క్రయ,విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తిసుకుంటామని ఆయన తెలిపారు. నిందితుడిని సంగారెడ్డి జైలుకు తరలించనున్నట్లు ఆయన తెలిపారు.

## మాసాయిపేట, కొప్పులపల్లి గ్రామాల్లో పోలీసుల కార్డన్ సెర్చ్



తనిఖీలు చేస్తున్న పోలీసులు

**వెల్దుర్తి, మార్చి 21 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలో మంగళవారం రామాయంపేట సర్కిల్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కమ్యూనిటీ కనెక్టివిటీ కార్యక్రమం నిర్వహించారు. కార్డన్ సెర్చ్‌లో భాగంగా ఇంటింటికీవెళ్లి వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని 30 బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే కొప్పులపల్లిలో సరైన పత్రాలు లేని 11 బైక్‌లను, 2 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కమ్యూనిటీ కనెక్టివిటీ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. ప్రయాణాలు చేసేటప్పుడు వాహనదారులు తప్పకుండా సరైన పత్రాలను దగ్గర ఉంచుకోవాలని, లేని యెడల జరిమానాలతో పాటు వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డుపై ప్రయాణాలు చేసేటప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, ఎస్ఐలు, 30 మంది పోలీసులు పాల్గొన్నారు.

## భవనం పైకప్పు కూలి ఒకరికి గాయాలు

**జగదేవ్‌పూర్, మార్చి 21 (ప్రభాతవార్త):** ప్రమాదవశాత్తు భవనం పైకప్పు కూలడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన జగదేవ్‌పూర్ మండలం మాందాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... గ్రామానికి చెందిన లింగాల బిక్షపతి ఇంటి పైకప్పు ప్రమాదవశాత్తు కూలడంతో ఇంట్లో ఉన్న కూతురు కవిత(25)కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ లింగాల బిక్షపతి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూస్తామని అన్నారు.

## 'కంటి వెలుగు' దేశానికే ఆదర్శం

**జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ**

**చిన్నకోడూరు, మార్చి 21, ప్రభాతవార్త :** కంటి వెలుగు పథకం దేశానికే అదర్శమని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని మాచాపూర్‌లో మంగళవారం ఎంపిపి కూర మాణిక్య రెడ్డితో కలిసి కంటివెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం స్టీల్ బ్యాంకును ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాజుల బాబు, రైతు సమన్వయ సమితి సభ్యులు వెంకటేశం, పిఏసిఎస్ చైర్మన్ సదానందంగౌడ్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిటిసి జమునఎల్లయ్య, ఉప సర్పంచ్ సురేష్, ఏఎంసి డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాజారెడ్డి, నరసింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో విద్యార్థులను కొరికిన ఎలుకలు

**కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ఎండి ఇమామ్**

**సిద్దిపేట రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** గురుకుల పాఠశాలలో విద్యార్థులను ఎలుకలు కొరికినా పట్టించుకునే నాథుడే లేడని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, సిద్దిపేట పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులను ఎలుకలు కొరికాయన్నారు. గుట్టుచప్పుడు కాకుండా విద్యార్థులకు ప్రభుత్వ అసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారని తెలిపారు. ఎలుకలు కొరికిన సంఘటనను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయకుండా గోప్యంగా ఉంచడం సరికాదన్నారు. రాత్రి సమయంలో విద్యార్థులు నిద్రించాలంటే జంకుతున్నారని తెలిపారు. పాఠశాలలో ఎలుకల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా గురుకుల పాఠశాలను ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మజర్ మాలిక్, గయాజుద్దీన్, అయుబ్, కలీం పాల్గొన్నారు.

## కొమురవెళ్లి మల్లన్నకు రూ.లక్షా 11వేల విరాళం



కొమురవెళ్లి మల్లన్నను దర్శించుకున్న చంద్రారెడ్డి, మేకల కనకయ్య

**మర్కుక్, మార్చి 21 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రణీతారెడ్డి చంద్రారెడ్డి దంపతులు మంగళవారం కొమురవెళ్లి మల్లన్న స్వామిని దర్శించుకొని ఆలయ అభివృద్ధి కోసం రూ.లక్షా 11వేలు విరాళం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆలయ అభివృద్ధి కోసం మా వంతుగా విరాళం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి బంధువులు, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మసకబారిన కళ్లకు వెలుగులు : ఎమ్మెల్సీ



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**మర్కుక్, మార్చి 21 (ప్రభాతవార్త):** మసకబారిన కళ్లలో వెలుగులు నింపేందుకే సిఎం కెసిఆర్ కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. మంగళవారం మర్కుక్‌లో ఎంపిపి పాండు గౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్‌తో కలిసి ఆయన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చైతన్యశంకర్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి : ఎంపిపి



కంటి పరీక్షలు చేయించుకుంటున్న సర్పంచ్ బంగ్లా గణేష్

**ములుగు, మార్చి 21 (ప్రభాతవార్త):** కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్ పేర్కొన్నారు. ములుగు మండలం సింగన్నగూడ గ్రామంలో మంగళవారం సర్పంచ్ బంగ్లా గణేష్ ఆధ్వర్యంలో ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్ స్థానిక ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, వైద్యులతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్న గ్రామస్తులకు కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

**-వైఎస్ఆర్‌సిపి నాయకులు మల్లిఖార్జునరెడ్డి**

**హుస్నాబాద్ రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ కన్వీనర్ అయిలేని మల్లిఖార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రోజున వ్యవసాయ విస్తరనాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో సైతం నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం ఇవ్వలేదని ఈసారైనా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి

**ములుగు, మార్చి 21 (ప్రభాతవార్త):** సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్‌ను మంగళవారం డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపోచమ్మ నిర్వాసిత గ్రామాలైన తునికిబొల్లారం ఆర్‌అండ్ఆర్ కాలనీ మామిడ్యాల, బహిలంపూర్, తనేదార్‌పల్లి గ్రామాల ప్రజలకు సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలు త్వరగా నెరవేర్చాలని కలెక్టర్‌కు విన్నవించినట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ త్వరలోనే ఆర్‌అండ్ఆర్ కాలనీని సందర్శించి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.



జిల్లా కలెక్టర్‌ను శాలువాతో సన్మానిస్తున్న అంజిరెడ్డి తదితరులు

# అన్నివర్గాల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ**



మాట్లాడుతున్న రోజాశర్మ

**చిన్నకోడూరు, మార్చి 21, ప్రభాతవార్త :** అన్నివర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి కూర మాణిక్య రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధశాఖల అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. రైతులు ఆయిల్‌ఫామ్ పంటను సాగుచేయడానికి ముందుకు రావాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడి వస్తుందన్నారు. కంటి వెలుగు శిబిరంలో ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. చిన్నకోడూరు మండలాన్ని అన్ని రంగాలల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎంపిపి కూర మాణిక్యరెడ్డి మాట్లాడుతూ మండలంలో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. రైతు సంక్షేమానికి, మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కొండం వనితా రవీందర్‌రెడ్డి, మేడికాయల వెంకటేశం, శ్రీనివాస్, దేశిరెడ్డి, పాపయ్య, కాసర్ల దుర్గారెడ్డి, కామిని ఉమేష్‌చంద్ర, ములకల కనకరాజు, గాజుల బాబు, మద్దికుంట నవీన్, పన్యాల లింగారెడ్డి, మోసర్ల జయవర్ధన్‌రెడ్డి, కాల్వ ఎల్లయ్య, సిద్దుల శ్రీనివాస్, తాళ్లపల్లి స్వరూప, పరకాల మల్లేశం గౌడ్, అనిత బాలయ్య, లచ్చయ్య, సదానందం గౌడ్, జేరిపోతుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నీచ రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**బెజ్జంకి, మార్చి 21, ప్రభాతవార్త :** లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా బిఆర్ఎస్ నాయకులు నీచ రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు ముక్కిస రత్నాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ప్రతిపక్ష నేతలు ఎంపి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఫొటోలను ఏర్పాటు చేయకపోవడం సరికాదన్నారు. ప్రొటోకాల్ విషయంపై కలెక్టర్‌కు సైతం విన్నవించిన ఎలాంటి చర్యలు చేపట్టలేదని బెజ్జంకి మండలంలో నియంత పాలన వ్యవస్థకు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఊతం పోస్తున్నారని మండిపడ్డారు. అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం దేవాలయ ట్రస్టీలుగా కేవలం 5 గురు మాత్రమే నియమించాలని నియమం ఉండగా అదే గుడిలో 7గురితో ప్రమాణ చేయించి అట్టహాసంగా పార్టీ కార్యక్రమం మాదిరిగా అలయ కమటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిపించారని మండిపడ్డారు. స్థానిక లక్ష్మీనరసింహా స్వామి అలయాన్ని 15 కోట్లతో యాదాద్రి అలయం మాదిరిగా అభివృద్ధి చేస్తామని చెప్పి యేండ్లు గడుస్తున్నా అలయ అభివృద్ధి శూన్యమన్నారు. ఇప్పటికైనా అలయ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ద చూపాలన్నారు. సమావేశంలో మాజీ ఎంపిపి ఒగ్గు దామోదర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహంకాళి ప్రవీణ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్, మండల ఉపాధ్యక్షులు బోనగిరి రాజేందర్, పట్టణ అధ్యక్షులు బండిపల్లి రాజు, నాయకులు చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, కుమార్, నవీన్, హరీష్, అనిల్, రవి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి

**హుస్నాబాద్ రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ ఎంపిపి లకావత్ మానస సుభాష్ అన్నారు. మంగళవారం మండలంలోని నాగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ బత్తుల సునీతశ్రీనివాస్‌తో కలసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న ప్రతీ ఒక్కరు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివొ కుమారస్వామి, ఎంపివొ సత్యనారాయణ, కార్యదర్శి రాజమణి, మాజీ సర్పంచ్ బత్తుల శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం : కౌన్సిలర్



కంటి వెలుగు వైద్య సిబ్బందిని సన్మానిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అంధత్వ నివారణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని కంటి వెలుగు పథకాన్ని అమలు చేస్తుందని 37వ వార్డు కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మీఅనంద్ అన్నారు. పట్టణంలోని 37వ వార్డులో గత వారం రోజులుగా కంటి వెలుగు శిబిరం నిర్వహించి వార్డులోని ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి విజయవంతం చేసిన కంటి వెలుగు వైద్య సిబ్బంది, మెప్మా, అంగన్‌వాడీ, మున్సిపల్ సిబ్బందిని మంగళవారం కౌన్సిలర్ బాల్‌లక్ష్మీఅనంద్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వార్డులో కంటి పరీక్షలు నిర్వహించిన అవసరమైన వారికి వెంటనే ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. మంత్రి హరీష్‌రావు ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. మంత్రి హరీష్‌రావు, మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు సహకారంతో వార్డును అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు.

## గౌడ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**కొండపాక, మార్చి 21, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా సాధుపల్లి రాజుగౌడ్, ఉపాధ్యక్షుడుగా పాల వేణు, కార్యదర్శి పాల శంకర్, సంయుక్త కార్యదర్శిగా పాల బాలయ్య, కోశాధికారిగా పాల స్వామి, కార్యవర్గ సభ్యులుగా మండల మహేష్, శివలింగు రంజిత్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన సంఘం సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం పటిష్టత కోసం కృషి చేస్తామన్నారు.

## హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

**కొండపాక, మార్చి 21, ప్రభాతవార్త:** హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటుచేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య ఆధ్వర్యంలో నిరసన తెలిపి మంగళవారం కుకునూరు పల్లి తహసీల్దార్ అశాజ్యోతికి పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి సొసైటీ హమాలిలకు ప్రభుత్వమే బిల్లులు చెలి ంచాలన్నారు. హమాలి కార్మికులకు పని గంటలు, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులవలే హమాలి కార్మికులకు వెల్ఫేర్‌బోర్డును ఏర్పాటుచేయాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్‌లాంటి చట్టబద్ద హక్కులు కల్పించాలని కోరారు. సీజన్‌లలో ఐకెపి, పిఎసిఎస్ సొసైటీల ద్వారా ప్రభుత్వం ధన్యాం కొనుగోలు చేస్తుందని, అందులో పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వమే బిల్లులు చెల్లించాలన్నారు. హమాలి కార్మికులవల్ల సమాజానికి, ప్రభుత్వనికి ఎంతో ఉపయోగం ఉందన్నారు. కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్, సిఐటియు మండల అధ్యక్షుడు మీస ఐలయ్య, నాయకులు దాసరి నాగరాజు, కనకయ్య, తోడేటి మహేష్, శ్రీరాములు, ఐలయ్య, ఈరు అంజయ్య, నర్సింలు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న హమాలి కార్మికులు



క్షీరాభిశేకం నిర్వహిస్తున్న నాయకులు

## సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**హుస్నాబాద్ టౌన్, మార్చి 21, ప్రభాతవార్త :** మండలంలోని నాలుగు రెవెన్యూ గ్రామాలైన గౌరవెల్లి, రేగొండ, కేశవపూర్, జనగామ గ్రామాలను హుస్నాబాద్ మండలంలో విలీనం చేసిన నేపధ్యంలో మంగళవారం రోజున ఎంపిపి లకావత్ మానససుభాష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డిల చేతుల మీదుగా సిఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎమెల్యే వొడితల సతీష్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పెండల ఐలయ్య, మార్కెట్ చైర్మెన్ అశోక్‌బాబు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్‌లు బొమ్మగాని రాజేశం, ఇటికల కవితకుమార్, కత్తుల మానస, పీచర సునీతారాములు, రజిత, సంపత్, మల్లేష్, సూర్యరెడ్డి, బైరగోని శ్రీనివాస్, భూక్య మల్లేష్, బైరి రవి, కత్తుల శంకర్, రాజయ్య, శంకర్, పర్శరాములు, కుమార్, వేణుగోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు డ్రోన్‌పై అవగహన సదస్సు

**రాయపోల్, మార్చి 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్ద అరెపల్లి గ్రామంలోని రైతువేదికలో రైతులకు డ్రోన్ వినియోగంపై జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో డ్రోన్ వినియోగాన్ని ప్రొత్సహిస్తున్నామని, స్వయం సహాయక బృందాల ద్వారా డ్రోన్ కొనుగోలు సాధ్యపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత డ్రోన్ టెక్నాలజీ ద్వారా ఉపాధి పొందవచ్చని వారు సూచించారు. అనంతరం ఫ్యాక్ట్ కంపెని ద్వారా ఏర్పాటు చేసిన డ్రోన్ ప్రదర్శనను రైతులతో కలిసి వారు వీక్షించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగరాజు, సర్పంచ్ కరుణాకర్, ఫ్యాక్ట్ కంపెని అసిస్టెంట్ జనరల్ మెనేజర్ రాంమోన్‌రావు, ఏఈవో భానుశ్రీ పాల్గొన్నారు.

## అర్హత ఉన్నవారు మరోసారి దరఖాస్తు చేసుకోండి

**-జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్**

**గజ్వేల్, మార్చి 21 (ప్రభాతవార్త):** అర్హత ఉన్నవారికి డబుల్ బెడ్‌రూం ఇళ్ళను కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలో మంగళవారం డబుల్ బెడ్‌రూం లక్కీ డ్రాను విజయవంతంగా నిర్వహించి లబ్ధిదారులకు డబుల్ ఇళ్ళను కేటాయించడం జరిగిందన్నారు. ఇంకా అర్హత ఉన్నవారికి అందుబాటులో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ళ కోసం ఆర్డీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## నాచగిరి పుణ్యక్షేత్రానికి ఆధ్యాత్మిక వైభవం తెస్తా

**-ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**వర్గల్, మార్చి 21 (ప్రభాతవార్త):** యాదాద్రి తరహాలో నాచగిరి పుణ్యక్షేత్రానికి ఆధ్యాత్మిక వైభవం తెస్తామని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. వర్గల్ మండలం నాచగిరి లక్ష్మీనృసింహ్మాస్వామి దేవాలయంలో జరుగుతున్న నవాహ్నిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం తెల్లవారుజామున విమాన రథోత్సవ కార్యక్రమాన్ని భక్తజన సందోహం మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రతాప్‌రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మహత్యం కలిగిన స్వయంభు నాచగిరి లక్ష్మీనృసింహ్మాస్వామి క్షేత్రం తెలంగాణ జిల్లాల్లోనే సుప్రసిద్ధ ఆలయంగా ప్రసిద్ధికెక్కినట్లు స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం, చిన్నచూపు ఫలితంగా ఈ క్షేత్రం అభివృద్ధికి దూరంగా నిలిచిందని తెలిపారు. సిఎం కెసిఆర్ ఆలయాల అభివృద్ధిపై దృష్టి సారించారని, ముఖ్యంగా హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నారన్నారు. నాచగిరి పుణ్యక్షేత్రం భవిష్యత్తులో గొప్ప పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జాలిగామ లత రమేష్‌గౌడ్, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఆలయ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, ఆలయ కార్యనిర్వహణాధికారి కట్ట సుధాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ డైరెక్టర్లు, వేదపండితులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీ లక్ష్మీనృసింహ్మాస్వామి విమాన రథోత్సవంలో వంటేరు ప్రతాప్‌రెడ్డి



మిరుదొడ్డిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

## టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జీచే విచారణ జరిపించాలి : రమేష్

**మిరుదొడ్డి, మార్చి 21, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని టిడిపి మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఇల్లెందుల రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు లక్ష్మీనగర్, అరేపల్లి, లింగుపల్లి, పెద్దచెప్యాల గ్రామాలలో టిడిపి శ్రేణులతో కలిసి ఇంటింటికి టిడిపి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎస్‌పిఎస్సీ భారీ కుంభకోణం అని ప్రభుత్వం నిష్పక్షిపాతంగా విచారణ జరిపించాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించకుండా, భృతి ఇస్తామని చెప్పి మొండి చెయి చూపిందన్నారు. రైతు రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎండి. జహంగీర్, రమేష్‌గౌడ్, శంకర్‌గౌడ్, మహేష్, లింగం, అకుల రాములు, భాస్కర్, ఎం.డి.ఖాదర్, నరసింహారెడ్డి, ఎల్లయ్య, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక బాధితులకు అండగా 'అభయజ్యోతి'

**సిద్దిపేట రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** మానసిక బాధితులకు అభయజ్యోతి అండగా నిలువడం సంతోషంగా ఉందని పట్టణంలోని 15వ వార్డుకు చెందిన నాయిని ప్రతాప్‌రెడ్డి, కూరెల్లి సుష్మలు అన్నారు. సిద్దిపేట పట్టణంలో లయన్స్‌క్లబ్ భవనంలో సహాయ సహకారాలతో కొనసాగుతున్న అభయజ్యోతి మనోవికాస కేంద్రంలో మంగళవారం రూ.18 వేల టాబ్‌తో పాటు రూ.2 వేల విలువ చేసే నిత్యావసర సరుకులను అందించారు. సంపాదించిన దానిలో కొంతైనా సేవా కార్యక్రమాలకు ఉపయోగించడంతోనే జీవితంలో నిజమైనా తృప్తి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో దమ్మ కమలాకర్‌రెడ్డి, జక్కుల రాజశేఖర్, నాయిని మధుసూదన్‌రెడ్డి, రహ్మత్, గూడ అమరేందర్‌రెడ్డి, నాయిని సంజీవరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బందికి సిమ్‌కార్డుల పంపిణీ

**హుస్నాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిడివొ కుమారస్వామి ఆధ్వర్యంలో ఉపాధిహామీ సిబ్బందికి సిమ్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపివొ పద్మ, టిఎ సురేష్, పర్శరాములు, వెంకటేష్, సివొ శ్రీధర్, ఫీల్డ్ అసిస్టెంట్‌ల సంఘం అధ్యక్షుడు సదానందం పాల్గొన్నారు.

## పేదల సంఘం మహాసభలను విజయవంతం చేయండి

**హుస్నాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** ఈనెల 24న హుస్నాబాద్ బస్ డిపోలో నిర్వహించనున్న గ్రామీణ పేదల సంఘం ఆరవ మహాసభలను విజయవంతం చేయాలని మంగళవారం గ్రామీణ పేదల సంఘం అధ్యక్షుడు చెన్నబోయిన వెంకటాద్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 24, 25 తేదీలలో నిర్వహిస్తున్న సభలకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని వెంకటాద్రి పిలుపునిచ్చారు. ఈనెల 24న సాయంత్రం నాలుగుగంటలకు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ ప్రారంభమై బస్‌డిపో వరకు సాగుతుందని చెప్పారు. సమావేశానికి మాజీ పార్లమెంట్ సభ్యులు సోలిపేట రామచంద్రారెడ్డి, విప్లవ కవి నిఖిలేశ్వర్, తెలంగాణ గ్రామీణ పేదల సంఘం అధ్యక్షులు కామ్రేడ్ పడిగ ఎర్రయ్య, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదల సంఘం అధ్యక్షులు బివిఎన్ పట్నాయక్‌తో పాటు ఉత్తరప్రదేశ్, బీహార్, బెంగాల్, మహారాష్ట్ర, కేరళ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన నాయకులు పాల్గొంటారని వెంకటాద్రి వివరించారు. ఈ సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని వెంకటాద్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక గ్రామీణ పేదల సంఘం నాయకులు గన్నెబోయిన వెంకటాద్రితో పాటు డివిజన్ కార్యదర్శి మల్లేశం, జల్లా కార్యదర్శి గన్నెబోయిన రాజేశం, కె సమ్మయ్య, జి మల్లారెడ్డి పాల్గొన్నారు.

## అంబేద్కర్ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

**-ఎస్సి,ఎస్టి అట్రాసిటీ పరిరక్షణ కమిటీ నియోజకవర్గ కన్వీనర్ లింగమూర్తి**



మాట్లాడుతున్న కేడం లింగమూర్తి

**హుస్నాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** అంబేద్కర్ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ నియోజకవర్గ కన్వీనర్ కేడం లింగమూర్తి అన్నారు. మంగళవారం బిఆర్ అంబేద్కర్ మహారాష్ట్రలోని మాల్‌చెరువు నీటిని తాకి నేటికి 96 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా బిఆర్ అంబేద్కర్ అంటరానితనాన్ని అస్పృశ్యతను ఎదిరించారని గుర్తు చేశారు. మనువాదులు అంబేద్కర్ హిందుయిజానికి వ్యతిరేకి అని ముద్రవేశారని, హిందుయిజంలో ఉన్న అంటరానితనానికి తప్ప ఆయన హిందూయిజానికి వ్యతిరేకి కాదన్నారు. భవిషత్ తరాలు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ వెన్న రాజు, బూరుగు కిష్టస్వామి, బిక్యనాయక్, హరీష్‌బాబు, సంపత్, శంకర్, రమేష్, రవి, రాఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు న్యూట్రిషన్ కిట్‌ల అందజేత

**అక్కన్నపేట, మార్చి 21, ప్రభాతవార్త :** న్యూట్రిషన్ కిట్ వాడడం వల్ల విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుందని ఆయుర్వేద వైద్యాధికారి సుజాత అన్నారు. మంగళవారం తెలంగాణ ఆయుష్ ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆయుష్ స్కూల్ హెల్త్ ప్రోగ్రాంలో భాగంగా అక్కన్నపేట మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న34 మంది విద్యార్థులకు న్యూట్రిషియన్ కిట్‌లను పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సరితతో కలసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆయుర్వేదిక్ ఫార్మాసిస్ట్ రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## సివి రామన్‌లో ఉగాది ఉత్సవాలు

**హుస్నాబాద్ టౌన్, మార్చి 21, ప్రభాతవార్త :** పట్టణంలోని సర్ సివి రామన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నందలి శోభకృత్ తెలుగు సంవత్సర ఉగాదివేడుకలను ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉగాధి పచ్చడి తయారు చేసి అందరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యయ బృదంతో పాటు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## సిపి శ్వేతకు నూతన పంచాంగం అందజేత

**సిద్దిపేట రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :** తెలుగు సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి అలయ అర్చకులు శాస్త్రోత్తంగా వేద అశీర్వచనం ఇచ్చి స్వామి వారి ప్రసాదం, నూతన తెలుగు సంవత్సర శ్రీ శోభకృనామ పంచాగాన్ని మంగళవారం సీపీ కార్యాలయంలో సీపీ శ్వేతకు అందించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్, అలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు మహాదేవుని సాంబయ్య, పడిగన్నగారి మల్లయ్య, రవి, శివప్రసాద్, సూర్యకుమార్, రేవన, సిద్దేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీ శోభకృనామ సంవత్సర పంచాగాన్ని సీపీకి అందిస్తున్న దృశ్యం

